

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్

# సంపూర్ణ రామాయణము

ఈస్ట్‌మన్ కలర్

దర్శకుడు: బాపు సంగీతం: కె.వి. మహదేవన్ ఛాయాగ్రహణం: కె.ఎస్. ప్రసాద్ నిర్మాత: నిడమర్తి పద్మాక్షి

'లక్ష్మీ ఫిలింస్

# సంపూర్ణ రామాయణము

## నటులు :

**శోభన్‌బాబు, యస్. వి. రంగారావు, గుమ్మడి**

చంద్రమోహన్, నాగయ్య, సత్యనారాయణ, నాగరాజు
భారతశ్రీ ఆర్జా జనార్ధనరావు, ధూళిపాళ. మిక్కిలినేని
పెమ్మసాని రామకృష్ణ, అశోక్ కుమార్, కాశీనాధ్‌తాతా
జగ్గారావు, ఆనందమోహన్, మాధవపెద్ది, అజాద్
జి. యస్. స్వామి, అబ్బాస్, పి. వెంకటేశ్వరరావు
వల్లం నరసింహారావు, పి. జె. శర్మ, తంబి
చలపతిరావు, రాఘవయ్య, హరగోపాల్,
మనోహరరావు, జయకృష్ణ,
బుల్లెయ్య, వడ్లమాని, కిశోర్

★

నరకీమణులు :
జయకుమారి, కనకదుర్గ, జూ. టి. పద్మిని, జూ. కాంచన

నేపథ్య గాయనీగాయకులు :
సుశీల, జిక్కి, లీల, ఘంటసాల, పి. బి. శ్రీనివాస్,
మాధవపెద్ది సత్యం, మోహన్‌రాజు, రాఘవులు

## నటీమణులు :

**చంద్రకళ, జమున, కృష్ణకుమారి**

హేమలత, శ్రీరంజని (జూ), పండరీబాయి
ఋష్యేంద్రమణి, ఛాయాదేవి, ఝాన్సీ
లీలారాణి, విజయలక్ష్మి, శ్యామల
రజని, కల్పన, సత్యవతి
విజయలీల, మున్నీ
రాజరత్నం & బేబీమున్నీ

★

వేదపఠనము :
సుబ్రహ్మణ్యశాస్త్రి బృందం

రఘువంశ సుధాంబుధి కీర్తన
చిట్టిబాబు వీణ

★

## -: సాంకేతిక నిపుణులు :-

| | |
|---|---|
| మాటలు : | ఆరుద్ర, ముళ్ళపూడి వెంకటరమణ |
| పాటలు : | దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఆరుద్ర |
| | సి. నారాయణ రెడ్డి, దాశరథి, కొసరాజు |
| పద్యాలు ; | స్వర్గీయ పానుగంటి లక్ష్మీనరసింహారావు |
| | గబ్బిట వెంకట్రావు |
| సంగీతం : | కె. వి. మహదేవన్ |
| సహాయకుడు : | పుహళేంది |
| టైటిల్ మ్యూజిక్ : | సి. చిట్టిబాబు & బృందం |
| డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : | కె. యస్. ప్రసాద్ |
| | D. F. T.; W. I. C. A. |
| ట్రిక్ ఫొటోగ్రఫి : | రవి నగాయిచ్ W. I. C. A. |
| సహాయకుడు : | హెచ్. రాజు |
| కూర్పు : | ఎ. సంజీవి A. F. E. |
| | మందపాటి రామచంద్రయ్య |
| కళ : | ఎ. కె. శేఖర్, వాలి |
| సహాయకుడు : | భాస్కరరావు |
| శబ్దగ్రహణం : | |
| మాటలు : | టి. రామచంద్రరావు (ప్రసాద్ స్టూడియోస్) |
| పాటలు : | ఎ. ఆర్. స్వామినాధన్ (విజయాగార్డెన్స్) |
| | పి. వి. కోటేశ్వరరావు (జెమినీ) |
| రీ రికార్డింగ్ : | ఎ. ఆర్. స్వామినాధన్ (విజయాగార్డెన్స్) |
| ప్రోసెసింగ్ : | పి. నారాయణస్వామి (జెమినీకలర్ లాబ్) |
| నృత్యాలు : | పసుమర్తి, వెంపటి చినసత్యం |

| | |
|---|---|
| మేకప్ : | రమేష్, మాధవరావు, సురేష్, అప్పారావు |
| | రాజన్, చిరంజీవిరావు, జయకృష్ణ, కె.వి. రమణ |
| శిరోజాలంకరణ : | తీడ తాతారావు, యస్. నాగేశ్వరరావు |
| దుస్తులు : | బి. నారాయణమూర్తి |
| స్టిల్స్ : | డి. రాధాకృష్ణమూర్తి (మాతా స్టుడియోస్) |
| పబ్లిసిటీ : | ఈశ్వర్ |
| ప్రెస్ పబ్లిసిటీ : | లక్ష్మీ ఎడ్వర్టైజర్స్ |
| ప్రెస్ రిలేషన్స్ : | కల్పనా ఎంటర్‌ప్రైజెస్ |
| సెట్టింగ్స్ : | సి. కుప్పుస్వామి, ఎ. ముత్తయ్య |
| అవుట్‌డోర్ సెట్టింగ్స్ | మండెల్లి సూర్యనారాయణ (కాకినాడ) |
| | గూడూరి వెంకటేశ్వరరావు (ఏలూరు) |
| | యస్. యన్. కె. ప్రసాద్ (ఇర్లపల్లి) |
| కళ | సోలాపురి శ్రీహరి |
| ప్రింటింగ్ & ప్రాసెసింగ్ : | జెమినీ కలర్ లేబొరేటరీ |
| స్టంట్స్ : | మాధవన్, రాజు |
| ప్రొడక్షన్ కంట్రోలర్ : | తంబి |
| ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ : | పి. శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు |
| | ఎస్. ఎస్. శర్మ, అప్పారావు, టి. లింగరాజు |
| ఆఫీస్-ఇన్-ఛార్జి : | సీతారామశాస్త్రి |
| అసోసియేట్ డైరెక్టర్స్ : | కె. వి. రావు, వి. యస్. బోస్ |
| స్టుడియోస్ : | ప్రసాద్, ఎ. వి. యం., విక్రమ్ |
| సెట్ ప్రాపర్టీస్ : | సినీ క్రాఫ్ట్స్ |
| అవుట్‌డోర్ ఎక్విప్‌మెంట్ : | ప్రసాద్ ప్రొడక్షన్స్ ప్రై. లిమిటెడ్ |

శ్రీ పద్మనాభ, విజయవాడ-3.

# :: కథాసారం ::

సత్యము, ధర్మము తప్పని మానవుడు సాధించలేనిది లేదని నిరూపించడానికే భగవంతుడు మానవుడై శ్రీరామునిగా అవతరించాడు. మానవుడిగానే జీవించాడు. కష్టాలకు క్రుంగక, సుఖాలకు పొంగక, ప్రలోభాలకు లొంగక స్థిరచిత్తుడై ధర్మపథాన చరించి పురుషోత్తముడైనాడు.

రామాయణము అంటే రాముడి మార్గము అని అర్థం. రాముడు నడచిన మార్గము అందరికీ ఆదర్శప్రాయమైనది. అట్టి జీవనమార్గాన్ని తెలియజెప్పడమే రామాయణం పరమార్థం. ప్రతి తల్లి తండ్రీ కోరుకొనే ఆదర్శ పుత్రుడు రాముడు. ప్రతి పడుచు భర్తగా కావాలని నోములు నోచే ఆదర్శ పురుషుడు రాముడు. ప్రతి చిన్నవాడు అన్నగా కోరుకొనేవాడు రాముడిలాంటి అన్న. ప్రజలంతా నేటికీ కలలుగనేది రామరాజ్యం. ఇలా యుగయుగాలకూ ఆదర్శప్రాయుడైన పూర్ణపురుషుడుగా రాముడు వెలుగొందాడు.

రామాయణం నేడు అందరూ పారాయణచేసే పుణ్యగ్రంథం అయినా వాల్మీకి మహర్షి దీనిని ఒక ఇతిహాసంగా-మానవత్వపు విలువలను చాటే మహత్కార్యంగా మధురాతిమధురమైన శబ్ద సంగీత స్వరవాహినిగా అపార మధురంగా ఆలోచనామృతంగా సంకల్పించి చిత్రించాడు.

కాంతా కనకాలచుట్టూ పరిభ్రమించే సమస్యలను నిలిపి ధర్మం గీటురాయిగా మానవుల ప్రవర్తనను కొలిచి చూపాడు.

రాముడి ఇంట రాజ్యం సమస్య. రావణుడి యింట పరకాంతాపహరణం సమస్య; అక్కడా యిక్కడా కూడా తల్లిదండ్రులు, ఆలుబిడ్డలు, కష్టసుఖాలలో ఎలా సంచరించారో కమనీయంగా చిత్రించాడు. ఆచంద్ర తారార్కం నిలచే అత్యుత్తమ గ్రంథంగా ప్రతిష్ఠించాడు.

రామనామం మధురమైనది. అత్యంత శక్తివంతమైనది. వసిష్ఠమహర్షి పురుషోత్తమునకు నామకరణం చేసినవేళ ఈనామంలో విశిష్టశక్తిని ప్రతిష్ఠించాడు.


'రా'అన్న బీజాక్షరము ఈశ్వరశక్తికి, 'మ'అన్నఅక్షరం విష్ణుశక్తికి నిలయమైనవి. అందువలన రామ నామాన్ని ఒక్కమారు స్మరిస్తే శివకేశవులను ఏకకాలంలో పూజించిన పుణ్యం లభిస్తుందంటారు.

వాల్మీకిమహర్షి ప్రపంచించిన ఈ దివ్యసుందరగాథను శ్రీరామ జననమునుండి రామ పట్టాభిషేకము వరకూ సర్వసమగ్రంగా, సర్వాంగసుందరంగా, సంగీతరసభరితంగా, సర్వవర్ణ రంజితంగా సంకల్పించిచేసిన చలనచిత్ర రూపకల్పనయే—


# సంపూర్ణ రామాయణము.

# "సంపూర్ణ రామాయణము"

## పాటలు



శ్లోకం 1 : శాంతాకారం భుజగశయనం
పద్మనాభం సురేశం
విశ్వాకారం గగన సదృశం
మేఘవర్ణం శుభాంగం
లక్ష్మీకాంతం కమలనయనం
యోగి హృద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం
సర్వలోకైకనాథం....



పద్యం : 2 రచన : శ్రీ గబ్బిట వెంకటరావు
గాయకులు : మోహన్‌రాజు, రామవులు, పి. బి. శ్రీనివాస్
మాధవపెద్ది సత్యం

వానర జననం - పద్యం

మార్తాండు ఘనతేజ మహిమ రూపొంది
సుగ్రీవు రూపాన క్షోణిలో వెలసె -
ప్రళయ కాలోగ్ర ప్రభంజనాంశమున
హనుమంతుడీ యిల అవతారమెత్తె -
గంభీర వారాసి కధిదేవుడైన
వరుణాంశ నీలుండు ధరలో జనించె -
దేవేంద్ర సుతుడైన ధీశాలి వాలి తనయుడై
అంగదుడు ఘనుడు జన్మించె -
రావణ వధార్థమై దేవతాగణము
తరలె నీ భువికి వానర సమూహముగ -
అలశంఖ చక్ర శేషాహి సహితముగ
విష్ణు ఘనతేజంబు పాయసంబయ్యె
ఆదినారాయణుండవనిలో వెలసె
శ్రితజన హృదయాల అమృతమ్ము గురిసె



శ్లోకం-3 రావణబ్రహ్మ కృత శివస్తోత్రము
గాయకుడు : మాధవపెద్ది సత్యం

జటా కటాహ సంభ్రమ భ్రమన్నిలింప నిర్ఝరీ
విలోలవీచి వల్లరీ విరాజమాన మూర్ధనీ
ధగద్ధగద్ధగ జ్వలల్లలాట పట్ట పావకే
కిశోర చంద్రశేఖరే రతిః ప్రతిక్షణం మమ



జయత్వ దభ్ర విభ్రమ భ్రమద్భుజంగ మస్ఫురత్
ధగద్ధగ ద్వినిర్గమత్కరాళ ఫాలహవ్యవాట్
ధిమిం ధిమిం ధిమిం ధ్వనమ్మృదంగ తుంగమంగళ
ధ్వనిక్రమ ప్రవర్తిత ప్రచండ తాండవః శివః

పాట-4 రచన : శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి
గానం : శ్రీమతి సుశీల, బృందం


రామా లాలీ ! మేఘ శ్యామా, లాలీ,
తామరసనయన, దశరథతనయ, లాలీ -రామ-
నిద్దరనైనా పెదవుల నవ్వుల
ముద్దరలుండాలి



తూగేజోలకు సరిగా ముంగురు
లూగుతుండాలి
ఇదే అమ్మ వొడి ఉయ్యాల
ఇదో నవరత్న దోల
ఏది కావాలి ? ఎవ్వరు ఊపాలి ?
ఎవ్వరు జోల పాడాలి !
నేనా
నేనో
నేనే
ఎందుకు ఆ చందమామ - ఎవ్వరి
విందు కోసమో రామ - శ్రీరామ
అందగాడనా నీ కన్న
అందరాదనా ఓ కన్నా
తరగని తగ్గని జాబిలి మా సరసనే ఉండగ
తరగని చెరగని పున్నమి మా కనులలో - నిండగ



కనులలో నిండగ
గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః
గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ
తస్మైశ్రీ గురవేనమః
వేలెడంత లేడు వేయివిద్యల దొరయైనాడు
ఆ వరబాల మూర్తి సౌరు చూడు చూడవే
ఆ తండ్రిగారు మురియుతీరు చూడు
అదెరా విల్లందుకొని అమ్ము వేయు వీరము
అదెరా విల్లందుకొని అమ్ము వేయు వీరము
అన్ని గుణము లెదురొచ్చి అయ్యను కొలిచేను
రామయ్యను కొలిచేను
పైన కాస్తే వెన్నెలౌను - పందిరేస్తే మల్లెలౌను
పడతి జానకి పెదవి పూస్తే పారిజాతాలు
కన్న జానకి మదిని దాస్తే సన్న సన్నని వలపులు
లేతమామిడి పూత కోరు
తీగ పందిరి ఊతకోరు
సీతకా శ్రీరామచంద్రుని చెలిమియే వైకుంఠము
ఆదిలక్ష్మి దేవికా హరి ఆంతరంగనివాసము -




శ్లోకం-5 గానం : మాధవపెద్ది సత్యం
కౌసల్యా సుప్రజారామా
పూర్వాసంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల
కర్తవ్యం దైవమాహ్నికం



పద్యం-5ఎ రచన: గబ్బిట వెంకటరావు
గానం: మాధవపెద్ది సత్యం-మోహన్‌రాజు-రాఘవులు-పి. బి. శ్రీనివాస్
సకల జగజాల సంక్షోభ కారియౌ
అతిశక్తిమయ పావకాస్త్రములమేను
ప్రళయ కాలాగ్నిల బడబానలజ్వాల
నణగార్చు ఘన వారుణాస్త్రమేను


ముల్లోకములనెల్ల కలోలమొనరించు
అసమానమౌ పవనాస్త్రమేను
అఖిలాండకోటి బ్రహ్మాండ భాండంబుల
అవలీల గెల్చు బ్రహ్మాస్త్రమేను

విశ్వసంరక్షణార్థమై వెలసినట్టి
దేవదేవుడవైన నీ సేవ జేయ
నిలచియున్నాము ఏమాజ్ఞ తెలుపుమయ్యా
రమ్యగుణసాంద్ర శ్రీరఘురామచంద్రా



పాట - 6 రచన : శ్రీ సి. నారాయణరెడ్డి
గానం : శ్రీమతి పి. లీల — శ్రీమతి జిక్కి

ఎవ్వడు నిను మించువాడు
ఈ రేడు లోకాల ఎందైన కనరాడు ॥ఎవ్వడు॥
మదనుడవని అందునా — వాడు
మాడిపోయిన వన్నెకాడు — చూడ
రూపమైనా లేనివాడు
ఇంద్రుడవని యందునా — వాడు
ఒడలెల్ల పొడలున్నవాడు—నీ—కొడుకన్న హడలున్నవాడు
ధనపతివని యందునా—వాడు—నిను కొలిచే బానిసీడు—నీ
ముంగిట పడియున్నవాడు
నరసుర కిన్నర గరుడులలో — నీ
సరితూగు రేడు మచ్చునకైనలేడు ॥ఎవ్వడు॥
కొనచూపే చాలురా — అది కుసుమాంగులకు జ్వాలరా
మిసిమి నవ్వే చాలురా—అది—రసవాహినుల డోలరా
మగువల కెరలించు మగసిరి నీదేరా
వగలను రగిలించు సొగసులు నీవేరా
అసమాన రమ్య రసికావతంస
అసురవంశ సరసి రాజ హంస ॥ఎవ్వడు॥
నిజభుజ కంపిత రజతాచలాగ్ర శేఖరా — సురభీకరా
అసదృశవిక్రమ ఛకచ్చకిత విషకంధరా — దశకంధరా
రాజ్యరమా, భాగ్యరమా — విజయ రమా రమణా
అస్త్ర శస్త్ర గదా ఖడ్గ — సుప్రయోగ నిపుణా
అనంతమూర్తీ — దిగంత కీర్తీ
విజయా — సదయా
అజరా — అమరా
ఎవ్వడు నిను మించువాడు
ఈరేడు లోకాల ఎందైన కనరాడు
ఎవ్వడు ?... ఎవ్వడు ?... ఎవ్వడు ?....



పాట-7 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి పి. సుశీల-పి. బి. శ్రీనివాస్

వెడలెను కోదండపాణి
అడవులబడి మునివెంబడి ॥వెడ॥
నడచినంతమేర వనము నందన వనమాయెను
స్వామి అడుగు లిడిన పుడమి మురిసిహర్షము వర్షించెను
పతిత పావనుని పదము భవబంధవినాశము
పాతకాల బండరాయి పడతిరూపు నొందెను ॥వెడ॥

పాట - 8 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి సుశీల- పి. బి. శ్రీనివాస్

పురవీధిని నడిచేది నరుడుకాదు హరియే
హరుని విల్లు పేతేదీ తరుణి చేపట్టేది
ఈ వరుడే సుందరుడే అని పౌరులు
దెందమ్ముల పరిపరి విధముల
ప్రస్తుతించి తిలకించగ పులకించగ ॥వెడ॥
నిండు జాబిలి కదా నెలత జానకి వదనము
పండు వెన్నెల వాడ పడతి శ్రీసదనము
దారంట పోయేది దశరథరామయ్య
క్రీగంట చూడ వలపుల జేగంటమ్రోగె ॥వెడ॥



పాట-9 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి పి. సుశీల-పి బి. శ్రీనివాస్

సీతారాముల కల్యాణం చూసినవారిదె వైభోగం
కళ్యాణ రాముని రూపం కాంచిన వారిదె కైవల్యం

ఆదిలక్ష్మియే సీతమ్మ ఆదిపురుషుడే రామయ్య
ఆది దంపతుల అభినవ పరిణయ మహోఘము అనుపమము
॥సీతా రాముల॥

పాట-10 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి పి. సుశీల
పి. బి. శ్రీనివాస్

ఎర్రన్ని దోసిట తెల్లన్ని ముత్యాలు
సీత తలంబ్రాలకై తీసింది
తీసిన ముత్యాలు దోసిలి రంగుతో
ఇంపుగా కెంపులై తోచాయి
కెంపులనుకున్నవి రామయ్య మైఛాయ
సోకగా నీలమ్ములైనాయి.
ఇన్ని రంగులు చూసి ఇంతి తెలబోయింది
ఇనకులుడు చిరునవ్వు నవ్వాడు



పద్యం-11 గానం : కీ॥ శే॥ పానుగంటి లక్ష్మీనరసింహరావు
గానం : మాధవపెద్ది సత్యం

చిదిమిన పాల్గారు చెక్కుటద్దములపై
జిగిబిగి చిరునవ్వు లొలయువాడు
కాళ్ళ గజ్జెలు ఘల్లు ఘల్లుమనగా అం
దరి కనుల్చల్లగా తిరుగువాడు
బుడి బుడి నడువుల పూర్వభూపాలగాథల
నేను నుడువుచో బలుకువాడు
రాఘవా ! ముద్దీయరా యన్న ఎగిరి గం
తిడుచు హాయిగ కౌగలించువాడు
అట్టి పదునాలుగేడుల బొట్టెనెట్టు
లసుర భీకర వనసీమ కంపువాడ
ననుచు నేడ్చితి నెప్పుడో యపుడు, మరల
నిపుడు నీ మూలమున అట్టులేడ్చుచుంటి

పాట - 12 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి సుశీల, శ్రీనివాస్

వెడలెను కోదండ పాణి-వనసీమకు ముని వృత్తిని
తండ్రి యాజ్ఞ తలదాలిచి-ధర్మమునే మది దలచి
తరుణి తోడ తమ్మునితో-రాసిరిని వీడి పురిని వీడి
అయోధ్య రామయ్య ఇక అడవుల పాలాయటంచు
అవని వగచె మిన్ను వగచె-అశ్రువులే ఏరులాయె
జనసముద్ర మౌన ఘోష



జానకి రాముని కలచెను-సాకేతపురి కేతనమే
తలవంచెను లజ్జతో - తలవంచెను లజ్జతో

పాట-13 గుహుడి పాట రచన: కొసరాజు రాఘవయ్య
గానం : ఘంటసాల, బృందం

రామయ్యతండ్రి-ఓ రామయ తండ్రి
మా నోములన్నీ పండినాయి-రామయ తండ్రి
మా సామివంటె నువ్వేలే-రామయ తండ్రి
తాటకిని ఒక్కేటున కూల్చావంట
శివుని విల్లు ఒక దెబ్బకె యిరిశావంట
పరశురాము దంతవాణ్ణి పారదరిమినావంట
ఆ కథలు సెప్పుతుంటె విని ఒళ్లు మరిశిపోతుంట -రామయ-
ఆగు బాబూ ఆగు !
అయ్యా నే వత్తుండా - బాబూ నే వత్తుండా
నీ కాలుదుమ్ము సోకి రాయి ఆడది అయినాదంట
నా నావమీద నీ కాలు పెడితె ఏమౌతాదో తంట
దయజూపి ఒక్కసారి కాళ్లు కడగనీయమంట
మూడుమూర్తులా నువ్వు నారాయణ మూర్తివంట -రామయ-



అందరినీ దరిజేర్చు మా రాజువే
అందరినీ జేర్చమనీ అడుగుతుండావే
నవు దాటలేక కాదులే - రామయ తండ్రీ
నన్ను దయమూడగ వచ్చావు రామయతండ్రీ
హైలెస్సా - లేలో - హైలెస్సా
హైలెస్సా - లేలో - హైలెస్సా

ఓ రాచవారి చినవాడా !
వల రాచకళల వగకాడా !
పగడాల జిగినేలు నిగనిగల మగరేడా !
సాచింది పడగ సాచింది
నా కడకొంగే పడగ సాచింది
మరులు పూచిన పొదరింట
మనకు కుదిరెను సరిజంట
రగులనీ తీయని మంట
బిగువు సడలని కవుగింట —సాచింది—
ఓసీ నిను చూసుకొని రోసిరి నను వీరు
ఎవరనుకున్నారే ? నే నెవరను కున్నారు ?
పది తలల రావణుని చెల్లెలినే
నీ యెదలోపల గుచ్చుకునే బల్లెమునే
నీ కండలు చీల్చి పీల్చి -
నీ నెతురు పీల్చి - పీల్చి
అంతు తేల్చుకుంటానే
ఆశ తీర్చుకుంటానే -
కణకణమను కామాగ్నిని-చల్లార్చు కుంటానే-




- 17 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి సుశీల, పి. బి. శ్రీనివాస్
సీతారాముల వియోగము – ఆ
తలపే హృదయ విదారకము
నాతిని గానక రామయ్య
నలు మూలల కనలుచు వెతికె
సీతా సీతా అను కేకలతో–భూతలమే కంపించె
ఆకశాన పయనించు జానకి–అభరణమ్ములు వాలిచె
ఆత్మేశునకని అనవాళ్ళు –హనుమ చేతిలో విడిచె
వెడలెను కోదండపాణి
శోకముతో పరితాపముతో–వెడిలెను కోదండపాణి –

-18 శబరి పాట రచన: శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రి
గానం: శ్రీమతి సుశీల
ఊరికే కొలను నీరు ఉలికి ఉలికి పడుతుంది
ఓరగా నెమలి పింఛమారవేసుకుంటుంది
ఎందుకో ఎందుకో ప్రతి పులుగు–ఏదో చెప్పబోతుంది
వనములో చెట్టు చెట్టు కనులు విప్పి చూస్తుంది
ఉండుండీ నా ఒళ్లు ఊగి ఊగి పోతుంది –



అదిగో రామయ్యే ఆ అడుగులు నా తండ్రివే
ఇదిగో శబరీ శబరీ వస్తున్నానంటున్నవి
కదలలేదు వెర్రి శబరి ఎదురు చూడలేదని
నా కోసమె నా కోసమె నడచి నడచి నడచీ
నా కన్నా నిరుపేద నా మహారాజు – పాపం అదుగో
అసలే ఆనదు చూపు– ఆపై ఈ కన్నీరు
తీరా దయచేసిన నీ రూపు తోచదయ్యాయ్యో
ఏలాగో! నా రామ! ఏదీ! ఏదీ! ఏదీ!
నీలమేఘ మోహనము నీ మంగళ రూపము
కొలను నడిగి తేట నీరు
కొమ్మ నడిగి పూలచేరు
పట్టునడిగి చెట్టు నడిగి
పట్టు కొచ్చిన ఫలాలు
పుట్ట తేనె రసాలు
దోరవేవో కాయలేవో
అరముగ్గిన వేవోగాని
ముందుగా రవ్వంత చూసి- విందుగా అందీయనా !




పాట-19 హనుమ పద్యం రచన: శ్రీ గబ్బిట వెంకటరావు
గానం : శ్రీ ఘంటసాల
నన్నేలు దైవమా నా తండ్రి రామా
కనుపించినాడవా కారుణ్యధామా
నీ రాక కోసమే నే నిన్నినాళ్ళు
నిలువెల్ల కనులుగా నిలిచియున్నాను
పాపాల హరియించు పేరునీదయ్య


భక్తులను పాలించు ప్రభువు నీవయ్యా
రామయ్య రామయ్య జాగేలనయ్యా
ఇకనైన నీ బంటు నేలుకోవయ్యా
శ్రీరామ జయరామ ఇనవంశ సోమ
జయహే పరంధామా లోకాభిరామా!

పాట-20 రచన శ్రీ దాశరధి గానం: శ్రీమతి జిక్కి

వానజల్లు కురిసిందీ లేరా లేరా
వొళ్ళు ఝల్లు ఝల్లందీ రారా రారా
నులి వెచ్చని కౌగిలిలోన
చెలి ముచ్చట తీర్చగ రారా
రారా రారా రారా ॥వాన॥



నీలి కురుల నీడలలోన-ముత్తు గొలుపు మల్లెలవాన
పెదవి చెంగు పానుపుపైన-పవళించే సమయమిదేరా
సాగిపోయే కాలమంతా-ఆగిపోయే వేళరా ॥వాన॥
అధరం అధరం అరవిందం
మధురం మధురం మకరందం
మధువాని యాని మైమరచి మరచి
నను వలచి గెలుచుకోరా ॥నులి॥
మరచిపో మొన్నటి రోజుల
మరిచిపో నిన్నటి రోజుల తేలిపో యీనాటి మోజుల
తేలిపో తూలిపో వాలిపో సోలిపో
తేలిపో తూలిపో వాలిపో సోలిపో



శ్లోక-21 గానం: మాధవపెద్ది సత్యం, రామవులు, శ్రీనివాస్ బృందం

శ్రీ ఆంజనేయం ప్రసన్నాంజనేయం
ప్రభాదివ్యకాయం ప్రకీర్తి ప్రదాయం
భజే వాయుపుత్రం భజే వాలగాత్రం
భజే హంపవిత్రం – భజే సూర్యమిత్రం
భజే రుద్రరూపం – భజే హం – భజే హం



పద్యం-22 రచన: గబ్బిట వెంకటరావు: గానం: మాధవపెద్ది సత్యం

ఎందులకే విభీత హరిణేక్షణా! ఈ గతి శోకమూర్తివై
కుందెదు? ఎందుకె కుసుమ కోమలి ఈ పెడమోము నీకుఇం
కెందుకు జాగు రమ్ము పరులెవ్వరు – నే రసికాగ్రగణ్యుడన్
సుందర సౌకుమార్య తను శోభల వెన్నెల చిందు రూపమా!




శ్లోకం-23 గానం: మోహన్ రాజు

శ్రీరాఘవం-దశరధాత్మజ మప్రమేయం
సీతాపతిం-రఘుకులాన్వయ రత్నదీపం
ఆజాను బాహుం-అరవింద దళాయతాక్షం
రామం-నిశాచర వినాశకరం-నమామి-

శ్లోకం-24 గానం: మాధవపెద్ది సత్యం, రామవులు, శ్రీనివాస్

వందే వానర నారసింహ ఖగరాట్
క్రోడాశ్వ వక్త్రాంచితం
నానాలంకరణం త్రిపంచనయనం
దేదీప్య మానం రుచా
హస్తాబ్జైః అసిఖేట పుస్తక సుధా
కుంభం కుశాద్రిం హలం



ఖట్వాంగం ఫణిభూరహం దశభుజం
సర్వారిగర్వాపహం –



పద్యం-25


రచన : శ్రీ గబ్బిట వెంకటరావు
గానం : శ్రీమతి జిక్కి

అపరంజి లేడికై ఆత్మేశు నంపిన
అవివేక ఫలిత మిట్లయ్యెననుమ
జనని గొల్చు లక్ష్మణు నిందలాడిన
పాపంబునకు నిది ఫలితమనుమ
ప్రాణేశు నెడబాసి రాకాసి లంకలో
క్షణమొక్క యుగముగా నసెదమనుమ
ఏనాటికైన తానే వచ్చి రక్షించు నన్న
యాసనే ప్రాణమున్నదనుమ
వేగమే తెంచి రావణు బింకమడచి
నన్ను నాస్వామి చేకొనకున్న యెడల
ఒక్క తృటియైన జీవింప నోపననుమ
ఆత్మహత్య శరణ్యమౌననుమ :

పద్యం-26

రచన : శ్రీ గబ్బిట వెంకటరావు
గానం - శ్రీ ఘంటసాల

ఠం ఠం ఠమ్మను భీషణ ధ్వనుల వింటన్ నారి సారించి, వై
కుంఠుండౌ రఘురామమూర్తి సముగ్రుండై విజృంభించి నీ



కంఠంబుల్ ఖండిగాల్చునాడు తరమే కాపాడ ఫాలాక్షుకున్
కుంతా! మొండితనంబు మాని శరణంచున్ రాము ప్రార్థింపరా!



పద్యం-27

రచన: శ్రీ గబ్బిట వెంకటరావు
గానం : శ్రీ మాధవపెద్ది సత్యం

అరెరే దుర్మతి కోతి! చాలునిక ఏలా ఈ ప్రగల్భంబు, దు
స్తరమ గంధర్వ సుపర్వులన్ గెల్చి, సాక్షాత్ శ్రీ మహాదేవుచే
వరముల్ గాంచి, నవగ్రహమ్ముల బంధించు లంకేశ్వరున్
నరుడా రాముడు గెల్చుటా! రణమన్నటున్–కోతికొమ్మచ్చులా :

పాట-28

రచన: శ్రీ గబ్బిట వెంకటరావు
గానం: శ్రీ ఘంటసాల

కోతియే గంభీర వార్నిధి కుప్పిగంతుగ దాటెరా
కోతియే రాకాసి లంఖిణి గుండెలదర గొట్టెరా
కోతి నీదు అశోకవనమును కూల్చి ధ్వంసము సల్పెరా
కోతియే ఎదిరింప వచ్చిన కుమతి అక్షయు జంపెరా
కోతియే లంకాపురము గగ్గోలునర్చెను నేడురా
కోతికి ఘనశక్తి వచ్చిన గూఢమర్మము చూడరా
రాతినాతిగ మారజేసిన రామపాద రజమ్మురా
రామ నామ స్మరణె ముక్తికి రాజమార్గము నమ్మరా
రామ రామ రఘురామా పరాత్పర
రాక్షస సంహార రణధీరా
రథాంగధర ఘనపతంగ వాహన





రమారమణ నారాయణా
రామ రామ రామ సీతా
రామ రామ రామ సీతా
రాం – రాం – రాం –

రామ[illegible]ంయ కది [illegible]లం [illegible] గుం[illegible]దె[illegible]రిం[illegible]
రమణి సీత ఎ[illegible]న్న [illegible]పదే పదే అ[illegible]రింది
కదలి గడిచె [illegible] ద [illegible]నికి వెడలెను కోదండపాణి
వెడలెను కోదండపాణి





పద్యం-29 రచన : శ్రీ గబ్బిట వెంకటరావు
గానం : శ్రీ ఘంటసాల

కనుగొంటిన్ కనుగొంటి జానకిని
శోక వ్యాకుల స్వాంతనా
జననిన్, రావణు లంకలో, వనములో
ప్రత్యర్థి కూటమ్ములో
అనిశంబున్ భవదీయ దివ్య పద
పద్మారాధనా దీక్షయై
దినముల్ లెక్కిడుచుండె మిమ్ము
గన – తండ్రీ ! రామచంద్ర ప్రభో !

పాట-30 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి సుశీల, శ్రీనివాస్

వెడలెను కోదండపాణి
కడలిమీద క్రోధముతో
సాగరుడే శరణాగతుడాయెను
వేగముగా వారధి రూపొందసాగెను
రాముడే తలచుకొన్న రాళ్ళు తేలవా
రామయ్యను తలచ అవస్థ తీరవా !
జయ జయ రాం రాం
జానకి రాం
సీతారాం రాం శ్రీ రఘురాం
రామ రామ రాం సీతా–రామ రామ రాం !

పద్యం-31 రచన: శ్రీ గబ్బిట వెంకటరావు
గానం: శ్రీ మాధవపెద్ది సత్యం

ఏ పాదపద్మమ్ము ఏడేడు లోకాలు
కన్నట్టి బ్రహ్మయే కడిగినాడు
ఏ పాదపద్మమ్ము పాపాల హరియించు
పుణ్యభాగీరథి పుట్టినిల్లు
ఏ పాద పద్మమ్ము కంత తాకినయంత
రాతిలో అందాల నాతి వెలసె
ఏ పాదపద్మమ్ము నీక్షించి తరియింప
పరమహంసలు తపోనిరతులైరి
ఏ పదాబ్జమ్ము బ్రహ్మాండ మెల్ల నిండి
బలిని పాతాళ జగతికి పంపగలిగె
అట్టి శ్రీరామ పాదమ్ము పట్టుకొనుమ
అందలేనట్టి మోక్షమ్ము నందుకొనుమ–

పద్యం-32 లక్ష్మణ మూర్ఛ రచన: శ్రీ గబ్బిట వెంకటరావు
గానం- శ్రీ ఘంటసాల

నను బాసి మనలేక వనవాసివైతివే
ఏ రీతి నను వీడి ఏగినావు
ఏనాడు నా మాట కెదురాడి ఎరుగవే
నేడు నాతోడ మాటాడవేమి



కనురెప్పవలె నన్ను కాపాడనెంతువే
కనువిచ్చి నీయన్న కాంచవేల
పూని నిద్రాహారములు మానినాడవే
ఈ దీర్ఘ నిద్ర నీకేలనయ్యా
ఎపుడు వెనువెంటనే చరియించు నీవు –
ఇపుడు మున్ముందు దివికేగ హేతువేది –
అనుజుడవు నెచ్చెలివి, బహిః ప్రాణమీవు –
తమ్ముడా ! నీవులేని ఈ ధరణియేల ?
ధరణి సుత ఏల? ఈ జీవితమ్మికేల ?



పద్యం-33 గోపీనాథ రామాయణం గానం: శ్రీమతి సుశీల
ధర్మ దేవతలార ! ధర్మాంబులార !
నిగమ సాధకులార ! నిగమంబులార !
వరవరులార ! కిన్నెరవరులార !
పంచభూతములార ! పరహితులార !
ఘన మనోవాక్కాయ కర్మంబులందు
ఇనకులుడు నా స్వామి పాదమ్ము దక్కను
తప్పి చరించిన నో యగ్నిదేవ
దహియించుమయ్యా నా తనువు నీ క్షణము

పాట- 34 రచన : ఆరుద్ర
గానం : శ్రీమతి సుశీల, శ్రీనివాస్
దనుజుని దునుమాడి – ధరణీసుత చెఱబాపి
తమ్మునితో నమ్మిన పరిజనులతో



భూమి జనులు కోరుకొనే
రామరాజ్య స్థాపనకై వెడలెను కోదండపాణి
వినువీధిని పుష్పకమున వెడలెను కోదండపాణి



పద్యం-35 రచన : కీ. శే. పానుగంటి లక్ష్మీనరసింహారావు
గానం: శ్రీ ఘంటసాల
సర్వమంగళ గుణ సంపూర్ణుడగుచున్న
నరుడు దేవునిగాగ నరయుగాత
రామ నామము భవసోమభంజన దివ్య
తారకనామమై తనరుగాత
పది కోసులకు నొక పల్లెనైనను రామ
భజన మందిర మొండు వరలుగాత
కవులెల్ల నీ దివ్యకథ నెన్నొరీతుల
గొనియాడి ముక్తికై కొండ్రుగాత
ఎట్టి ప్రాణియు శ్రీరామ చుట్టపడక
వ్రాయబడకుండును గావుత రామవాక్య
మనిన తిరుగని దని యర్థమగును గాక
రమ్యగుణధామ రఘురామ రామ రామ

హారతి-36 గానం: శ్రీమతి సుశీల, శ్రీ శ్రీనివాస్
పవమాన సుతుడు బట్టు
పాదార విందములకు
నీనామ రూపములకు
నిత్య జయ మంగళం !

లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్

# సంపూర్ణ రామాయణము

ఈస్ట్‌మన్ కలర్



లక్ష్మీ ఫిలింస్

LAKSHMI

దర్శకుడు: బాపు సంగీతం: కె.వి. మహదేవన్

ఛాయాగ్రహణం: కె. ప్రసాద్ నిర్మాత: నిడమర్తి పద్మాక్షి